



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 206

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 24 డిసెంబరు 2023


## పరిశ్రమ ను ప్రారంభించిన సిఎం జగన్











**గోపవరం, వైఎస్సార్ జిల్లా,కలంకౌంటర్** : బద్వేలు వద్ద గోపవరం పారిశ్రామిక పార్కులో సెంచురీ ప్లై పరిశ్రమను ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్.

## పీవీ వర్ధంతి సందర్భంగా జ్ఞానభూమి వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం రేవంత్

- దేశకీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి అన్న ముఖ్యమంత్రి
- పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచారని వ్యాఖ్య



**తెలంగాణ, కలంకౌంటర్** : పీవీ కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన పీవీ జ్ఞానభూమి వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశకీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి పీవీ అన్నారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థంగా మారిన పరిస్థితుల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. బంగారాన్ని కుదువపెట్టి అప్పు తేవడంపై పీవీ ఒక మాట చెప్పారని... తెలివైన వాడు సగం ఆస్తిని కుదువపెట్టి అయినా సరే మిగతా ఆస్తిని కాపాడుకుంటారని చెప్పారని గుర్తు చేశారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకు వచ్చిన వ్యక్తి పీవీ అన్నారు. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారని తెలిపారు. పీవీ మన మధ్య లేకపోయినా ఆయన చేపట్టిన సంస్కరణలు ఎప్పటికీ ఆచరణీయమన్నారు. పీవీ ఘాట్, జైపాల్ రెడ్డి ఘాట్‌లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీరిద్దరు తెలంగాణకు లంకె బిందెలవంటి వారన్నారు.






## వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేడుకగా స్వర్ణరథోత్సవం




**తిరుమల,కలంకౌంటర్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు రథాన్ని అధిరోహించి నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వర్ణరథాన్ని టీటీడీ మహిళా ఉద్యోగులతో పాటు పలువురు మహిళలు గోవింద నామస్మరణతో, భక్తిశ్రద్ధలతో లాగారు. స్వర్ణరథోత్సవాన్ని గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులు దర్శించుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మా రెడ్డి, జేఈవో లు సదా భార్గవి, వీరబ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాస్టర్ల కు వస్త్రాలు పంపిణీ






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి, మచిలీపట్నం మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ డేవిడ్ సామ్యూల్, డిప్యూటీ మేయర్ విజయలక్ష్మి,మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, క్రిస్టియన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జక్కుల ఆనంద్ , థామస్ నోబుల్ తదితరులు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వెనిగండ్ల రాము



**గుడివాడ,కలంకౌంటర్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉత్తరద్వార దర్శనం చేసుకున్న వెనిగండ్ల రాము స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటి మీద (జగన్నాధపురం) వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి, ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రక్కన ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివార్లను వెనిగండ్ల రాము దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు పాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు.

## సెయింట్ జాన్సులో అంగరంగ వైభవంగా సెమీ క్రిస్మస్




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల హెడ్ మిస్ట్రెస్ ఝాన్సీ సాబు ఆధ్వర్యంలో పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ పర్యవేక్షణలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఈ ప్రాంత ప్రముఖ క్రీస్తు ప్రబోధకులు తోట జాషువా , తోట ఏపెప్రే, డి.సీ చైర్మన్ జాషువా, పాస్టర్ సుధాకర్ , వైస్ ఎంపీపీ వడిమే చిన్నారి బాబు పాల్గొని ప్రపంచం మానవాళికి అందించిన బోధనలను ఏసుప్రభు ప్రేమతత్వాన్ని విద్యార్థిని విద్యార్థులకు తమదైన శైలిలో వివరించారు. పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రత్యేకమైన పండుగ అన్నారు క్రీస్తు ప్రబోధించిన ప్రేమ తత్వాన్ని పెంపొందించుకోవాలని ఇతరులకు సహాయపడే గుణాన్ని అవలంబించుకోవాలని అన్నారు క్రిస్మస్ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఏసుప్రభు ప్రబోధనలను నాటిక ల రూపములలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

## ఘనంగా జరిగిన కైకాలసత్యనారాయణ కాంస్య విగ్రహావిష్కరణ

● విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని






**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నవరస నటనాసార్వభౌముడు కైకాల సత్యనారాయణ నిలువెత్తు కాంస్య విగ్రహా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. కైకాల కుటుంబ స భ్యులతో కలిసి ఆయన విగ్రహాన్ని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించి, నిలువెత్తు పూలమాలతో నివాళులర్పించారు. ఒక వ్యక్తిగా గుడివాడలో ప్రస్థానం ప్రారంభించిన కైకాల సత్యనారా యణ, 8వందల చిత్రాల్లో నటించి లెజెండ్ గా ఎదిగిన మహోన్న తుడనీ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే కొడాలి నాని కొనియాడారు. నాడు చంద్రబాబు సూచనలతో పార్లమెంట్ సభ్యుడిగా పోటీచేయమని ఆయనతో ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా, కైకాలను కోరిన వారిలో తాను ఉన్నానని, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా కైకాల గెలవడమే కాక, తన ప్రభావంతో ఏలూరు, తెనాలి పార్లమెంట్ సభ్యులను కూడా గెలిపించిన సత్తా కైకాలదని నాటి విషయాలను ఎమ్మెల్యే నాని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్న అజాతశత్రు- వైన కైకాల జీవితం ఆదర్శప్రాయమని ఎంపీ వల్లభనేని బాలశౌరి కొనీయాడారు. విద్యాభ్యాసం పూర్తిచేసుకుని, కళా రంగంలో ఓనమాలు నేర్చుకున్న గుడివాడలో కైకాల విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన సోదరుడు సినీ నిర్మాత కైకాల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కైకాల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాని, ఎంపీ బాలశౌరి సత్కరించారు. అనంతరం కాపు సేవా సమితి ఆధ్వర్యంలో కైకాల వర్ధంతి సందర్భంగా అన్నా సమారాధన నిర్వహించారు . విగ్రహావిష్కరణ వేడుకల్లో కైకాల బార్య నాగేశ్వరమ్మ ,కుమారులు లక్ష్మీ నారాయణ , వెంటరామారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు,కాపు సేవా సమితి అధ్యక్షుడు నల్లగంచు వెంకట రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటి చంటి, కాపు సేవా సమితి పెద్దలు అళ్ళ చెన్నకేశవ రావు, సుంకర గాంధీ, పంచకర్ల వెంకట్, పొన్నూరు రామకృష్ణ, అడబాల అప్పారావు, తోట శివాజీ, ఏపీ టిడ్కో డైరెక్టర్ పత్తివాడ చిన్నారి,మున్సిపల్ మాజీ చైర్మన్ రంగనాయకమ్మ, ప్రభాకర నాట్య మండలి కార్యదర్శి మట్టా రాజా,కైకాల కుటుంబ సభ్యులు, కళా కారులు, పెద్ద సంఖ్యలో కైకాల అభిమానులు, కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.

## యువగళం విజయోత్సవ సభ వైసీపీ ప్రభుత్వం వెన్నులో వణుకు మొదలైంది - కొనకళ్ల నారాయణరావు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజల్ని వశరుచుకోవాలని చూసినా జగన్ కు శంకరగిరిమాన్యమే అని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి కలయికతో యువ గళం పై విజయోత్సవ సభ జరిగినందున విలేకరుల సమావేశము నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జనసేన కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ కృష్ణ, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి బండి రామ కృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బచ్చుల బోస్, గోపు సత్యనారాయణ, ఏలియాస్ పాషా, లంకే శేషగిరి, కుంచె నాని, బత్తిన దాస్,గుమ్మడి విద్యాసాగర్, సలీమ్, కరెడ్ల సుశీల, పి.వి. ఫణి కుమార్, జనసేన నాయకులు గద్దం రాజు, భీమవరపు పరమేశ్వర రావు, బాడిగ శంకర్, యార్లగడ్డ సీతారామయ్య, ప్రవీణ్ చిల్లిముంత పాల్గొన్నారు.

## ముక్కోటి సందర్భంగా మంత్రి రోజాతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న దేవకి




మంత్రి రోజాతో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఆలయం వెలుపల,బంగారు రథం వద్ద రోజా తో కలసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ముక్కోటి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి రోజాతో కలిసి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవకి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరి లక్ష్మయ్య, బచ్చు విలాస్ పాల్గొన్నారు.

**–రవికుమార్,9346935672**

## ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ జనార్ధన స్వామి



**కందుకూరు,కలంకౌంటర్ :** ముక్కోటి ఏకాదశి పర్వతను సందర్భంగా పట్టణంలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీ జనార్ధన స్వామి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అనంతస్వామి వేకువ జామున స్వామి వారి గుడి ఉత్సవం నిర్వహించి స్వామివారి ఉత్తర ద్వారం ఏర్పాటు చేశారు. భక్తులు వేకువజాము నుంచి క్యూ లైన్ లో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, కార్యనిర్వాహణాధికారి బైరాగి చౌదరి అన్ని ఏర్పాట్లు చేశారు.ఆలయం వద్ద, క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా పోలీసులు దగ్గరుండి ఏర్పాట్లు చూశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పి.హెచ్.డి పట్టా పొందిన ప్రకాశం కళాశాల కంప్యూటర్స్ అధ్యాపకుడు



**కందుకూరు,కలంకౌంటర్ :** తమ కళాశాలలో కంప్యూటర్స్ డిపార్ట్మెంట్లో అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న పోకూరి శ్రీనివాసరావు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందారని కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు. శ్రీనివాస రావు 'ఆప్టిమల్ ఫీచర్ ఎంపిక కోసం ప్రకృతి ప్రేరేపిత అల్గారిథమ్‌లను ఉపయోగించి లోతైన అభ్యాస వ్యూహాల ద్వారా ఇంప్రూవ్డ్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్' అనే శీర్షికతో కంప్యూటర్స్ విభాగంలో తన పరిశోధనలను చేపట్టారు. తన పి.హెచ్.డి నీ విజయవంతంగా పూర్తి చేయడానికి తన గైడ్ విట్ ప్రొపెసర్ డి.నాగరాజు మరియు ప్రకాశం కళాశాల మేనేజ్మెంట్ అందించిన సహాయ సహకారాలు ఎనలేనివని శ్రీనివాస్ రావు అన్నారు. ఈ క్రమంలో పదకొండు ఇంటర్నేషనల్ జర్నల్స్ లో పరిశోధన పత్రాలను ప్రచురించడం తో పాటు నాలుగు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లలో తన పరిశోధన పత్రాలను ప్రదర్శించిన శ్రీనివాసరావు కృషిని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్తులో ప్రకాశం కళాశాల మేనేజ్మెంట్ తమ అధ్యాపకులు పి.హెచ్.డి పూర్తి చేసుకోవడానికి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ నెల 20 వ తారీఖున ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. ఎన్.గీతాంజలి, ఏ.యన్.యు రీసెర్చ్ డీన్ డా. ఈ.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైవా పరీక్షలో ఉత్తీర్ణులై పి.హెచ్.డి పట్టాను సాధించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, కంప్యూటర్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ కె సుబ్బారెడ్డి, డాక్టర్ కె.వి.ఎస్.ఆర్, మాలకొండ రాయుడు, ఎన్. మాధవ మరియు అధ్యాపకులు శ్రీనివాసరావును అభినందించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న డిపిఓ నారాయణరెడ్డి

**ఒంగోలు, కలంకౌంటర్ :** శనివారం స్థానిక జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయములో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి జి వి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ.. క్రీస్తు చెప్పిన బోధ లన్నిటిలో శాంతి, సమాధానం ప్రేమను, ఇతరుల పట్ల సోదర భావం కలిగి ఉండాలని అన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం రద్దు..



**బాపట్ల కలంకౌంటర్ :** నెల25వ తేదీ సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడ మైనదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్జీలు ఇవ్వడానికి సుదూర ప్రాంతాల నుండి రావద్దని ఆయన ఆ ప్రకటనలో తెలియజేసారు.

## షష్టి ఉత్సవాల్లో పాల్గొన్న చక్కా కేశవ



**సింగరాయపాలెం, కలంకౌంటర్ :** ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం సింగరాయపాలెం లో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోస్వామివారి షష్టి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అలంకౌంటర్ దినపత్రిక కోఆర్డినేటర్, వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు స్వామి వారిని దర్శించుకొని, పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయం ఉత్సవ కమిటీ సభ్యులు కటకం సత్య ప్రసాద్, మాజీ ఆలయ కమిటీ సభ్యులు చీదెండ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రముఖ ఆయిల్ వ్యాపారి మాటూరి విజయభాస్కర్ జన్మదినోత్సవం సందర్భంగా సన్మానం చేసిన వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్.

# అంగన్వాడీ లకు న్యాయవాద సంఘం మద్దతు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీలు చేస్తున్న రిలే దీక్షకు మచిలీపట్నం న్యాయవాదుల సంఘం తరపున మద్దతు తెలుపుతూ శనివారం అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ లకు న్యాయ వాదులు, న్యాయవాద గుమస్తా లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నం న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు మాట్లాడుతూ 12 రోజులుగా అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డుపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న వారి సమస్యలపై ప్రభుత్వం మాట్లాడకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం, న్యాయవాదులు, డి పోతురాజు, ఎంపీ కొండయ్య, కూనపు రెడ్డిశ్రీనివాస్, రాజేష్, కిరణ్ కుమార్, అజ్మతున్నీసా బేగం,లావణ్య, కృప, రమాదేవి తదితరులతో పాటుగా న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నది జగనన్న లక్ష్యం




**తిరుపతి,కలంకౌంటర్ :** డాక్టర్ వై.యస్.ఆర్. కంటి వెలుగు పథకం ద్వారా లబ్ధిదారులకు కంటి అద్దాలను అందించిన నగర మేయర్ డాక్టర్ శిరీష. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గతంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయమని అందులో భాగంగా ఉచిత వైద్యం పంపించారని, కంటికి సంబంధించి పరీక్షలు నిర్వహించారు . అందులో భాగంగా శనివారం 27వ డివిజన్ సంబంధించి కంటి అద్దాలను లబ్ధిదారులకు తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అందజేశారు

# క్రిస్మస్ పండగ సందర్భంగా స్పందన కార్యక్రమం రద్దు.. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల కలంకౌంటర్ :** సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించవలసిన స్పందన కార్యక్రమాన్ని క్రిస్మస్ పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేయడ మైనదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి రావద్దని తెలియజేసారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా మాలకొండకు పోటెత్తిన భక్తులు

- స్వామి వారి ఆదాయం రూ 12,57,231/-లు
- అన్న ప్రసాదానికి బారీగా రూ 7,12,880/-లు



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులకు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి శనివారం రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కేబి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామి వారి ఆదాయం రూ 12,57,231/-లు వచ్చాయని ఆలయ ఈవో తెలిపారు. అన్న ప్రసాదానికి భారీగా రూ 7,12,880/-లు వచ్చాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గుడ్లూరు సిఐ సుబ్బారావు,వలేటివారిపాలెం ఎస్సై తమ సిబ్బందితో ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామివారికి ఉదయం అభిషేకం, లక్ష్మీ అమ్మవారికి కుంకుమ పూజ, అష్టోత్తరం, హెూమం నిర్వహించారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.



కృష్ణా జిల్లా ఉయ్యూరు వేణుగోపాలస్వామి దేవస్థానం లో ముక్కోటి ఏకాదశి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి వెంట్రప్రగడ వీరాంజనేయులు దంపతులు.
-ఉయ్యూరు,కలంకౌంటర్ :

# మాలకొండ అభివృద్ధి తన ధ్యేయం- ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

- పోటు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- కోటి 10 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు,కలంకౌంటర్ :** నియోజకవర్గంలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి అభివృద్ధి తన ద్యేయం అని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుమారు ఒక కోటి పది లక్షల రూపాయల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కొండ క్రింద పోటు భవనాన్ని, కొండపైన ముందు భాగంలో రేకుల షెడ్డును, టాయిలెట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాన్ని వేద ఆశీర్వచనం అందజేశారు . ఆలయ ప్రాంగణంలోభక్తుల సౌకర్యాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు.బోర్డుపై సూచించిన ధరలకు షాపులు వారు అమ్ముతున్నారా లేదా అనిభక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆలయ ఈవోకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్రెడ్డి మాట్లాడుతూ మాలకొండను అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. భక్తుల సౌకర్యార్థం అనేక అభివృద్ధి పనులు ఆలయంలో చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓలేటివారిపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు, ఆలయ ఈ ఓ కేబి శ్రీనివాసరావు, స్థాపతి సురేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# ధన్యవాదాలు ఎమ్మెల్యే సర్!



**కందుకూరు,కలంకౌంటర్ :** నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ గా నియామకం పొందుటకు సహకరించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి కి య-రమాల నాగభూషణం శనివారం సాయంత్రం పుష్పగుచ్చాన్ని చ్చి, ధాన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరిపై దేవుని కృప ఉంటుందని ఆశీర్వదించారు. పార్టీ పదవులు పొందిన వారు పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. నాగభూషణం మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీగా నియమించినందుకు పార్టీ అభివృద్ధి కొరకు, రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపు కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మహిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి నాయకులు అయ్యన్న, ముప్పవరపు కిశోర్, జి.మనోహర్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన ఆర్యవైశ్య మహిళ



**బాపట్ల కలంకౌంటర్ :** బాపట్ల పట్టణానికి చెందిన కీర్తిశేషులు కోళ్లపూడి సూర్య ప్రకాశరావు సతీమణి కొళ్ళపూడి కోటేశ్వరమ్మ అభిష్టం మేరకు ఆమె మరణానంతరం తన నేత్రాలు మరొకరికి చూపులు ఇవ్వాలని తన నేత్రాలను గురువారం ఆమె పరమదించడంతో రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఆమె కుమారుడు కోళ్లపూడి రామకృష్ణ అనుమతితో గుంటూరు శంకర్ నేత్రాలయ ంవారు కోటేశ్వరమ్మ నేత్రాలను స్వీకరించటం జరిగింది. ఆమె కుమారుడు రామకృష్ణ మాట్లాడుతూ నా తల్లి అనేకసార్లు నేను చనిపోయిన తర్వాత నా నేత్రాలు వేరొకరికి చూపునివ్వాలని చాలాసార్లు మాట్లాడిందని ఆమె కోరిక మేరకు నేత్రదానం చేయడం జరిగిందని అన్నారు.

# నో యాక్సిడెంట్స్ డే ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు “నో యాక్సిడెంట్స్ డే” ను సమర్థవంతంగా అమలు చేస్తున్న జిల్లా పోలీస్ అధికారులు..



**బాపట్ల కలంకౌంటర్ :** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు శనివారం జిల్లాలో “నో యాక్సిడెంట్స్ డే” కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.”నో యాక్సిడెంట్స్ డే” లో భాగంగా జిల్లాలో ఉన్న 69 యాక్సిడెంట్ ప్రొన్ ఏరియాలలో జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహిస్తూ, పరిమితికి మించి ప్రయాణికులతో వెళుతున్న వాహన దారులకు, ఓవర్ లోడ్ తో ప్రయాణించడం వలన కలిగే అనర్థాల గురించి, హెల్మెట్ సీట్, బెల్ట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, మైనర్లు వాహనాలను నడిపితే జరిగే పరిణామాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుక



**కందుకూరు,కలంకౌంటర్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముదిరాజ్ పాలెం లోని కోదండ రామస్వామి ఆలయం వద్ద ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధులలో ఊరేగింపు చేసారు. ఏకాదశి నాడు శ్రీ రాముల వారు విష్ణుమూర్తి అవతారంలో నాగశేష నీడన గరుడ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నగరంలో ఊరేగింపుగా వస్తున్న స్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ముదిరాజ్ పాలెం, శివాలయం వీది, పెద్ద బజార్, పొట్టి శ్రీరాములు సెంటర్, గ్రంథాలయం వీది, అందెలవారి వీది పోతురాజు మిట్ట పలు వీధులలో ఊరేగింపు సాగింది. ఊరేగింపు అనంతరం రామాలయం వద్ద నిర్వాహక కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు మరియు పంది పోతురాజు, మోసంగి కోటేశ్వరరావు, కొండిబోయిన శ్రీనివాసులు, బయ్యా నాంచారయ్య, మోసంగి ప్రసాద్, బాలిబోయిన తిరుమలరావు, మోసంగి హరి, పోతురాజు వెంకటేశ్వర్లు, ఓగూరు రమేష్, జి. రామరాజు, బైనీడి రమేష్, కొంగల సాయి ప్రకాష్, వెంకటేష్, రాజు, ప్రసాద్, శ్రీనివాసులు, బైనీడి కార్తీక్, బి. అజయ్, బి. హరిబాబు, శ్రీను, నరేష్, ప్రవీణ్, శివ, మధుబాబు, చెన్నయ్య, గోవిందు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జనార్ధన స్వామి ఆలయ రాజగోపురానికి అలంకారం వారి విరాళం రూ 25,525/-లు



**కందుకూరు,కలంకౌంటర్ :** స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానమునకు రాజగోపురం నిర్మాణం నిమిత్తం కీర్తిశేషులు అలంకారం కోటం రాజు ధర్మపత్ని వరలక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు అలంకారం బ్రదర్స్ 25525/-రూపాయలు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో జనార్ధన స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి బైరాగి చౌదరి కమిటీ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మనందం కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అలంకారం సోదరులు విస్తృతంగా ముందుకు వస్తున్నారని అన్నారు . వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఇలాంటి మంచి కార్యములు పెట్టిన అలంకారం సోదరులకు శ్రీ జనార్ధన స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.అలంకారం కోటం రాజు కుమారుడు అలంకారం విజయకుమార్, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.





మాజీ ప్రధాని పి వి నరసింహారావు వర్ధంతి వేడుకలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.
-మచిలీపట్నం,కలంకౌంటర్ :







ముక్కోటి ఏకాదశి సందర్బంగా వైష్ణవాలయాల్లో భక్తులు తెల్లవారు జామునుంచే దర్శనానికి క్యూ లో వున్నారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం తో పాటు పలు దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది.
-మచిలీపట్నం,కలంకౌంటర్ :



ముదినేపల్లి తాహసిల్దార్ కార్యాలయ సమీపంలో 12వ రోజు అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చలసాని జగన్మోహన్ రావు.
-గుడివాడ,కలంకౌంటర్ :

# ముక్కోటి శోభ







**మచిలీపట్నం,కలంకౌంటర్** : మచిలీపట్నం లో పలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.







నేడే ప్రారంభోత్సవం

ఉపాస్
హార్ట్‌కేర్ సెంటర్

పాత రాజమ్మ గారి హాస్పిటల్ కాంపౌండ్
సంతపేట, ఒంగోలు

తేది : 24 - డిసెంబర్ - 2023, ఆదివారం,
సమయం : ఉ.11.00 గం॥లకు

ముఖ్య అతిథులు

శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి గారు
మాజీ మంత్రి వర్యులు & శాసన సభ్యులు, ఒంగోలు

శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు
పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి గారు
శాసన సభ్యులు, చీరాల

శ్రీ శిద్దా రాఘవరావు గారు
మాజీ మంత్రివర్యులు

ప్రత్యేక అతిథులు

శ్రీ A.S. దినేష్ కుమార్ IAS గారు
కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్

శ్రీమతి మల్లిక గార్గ్ IPS గారు
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ - ప్రకాశం జిల్లా

శ్రీ M. వెంకటేశ్వరరావు గారు
కమీషనర్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్

శ్రీ K. నాగేశ్వరరావు గారు
అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ - ప్రకాశం జిల్లా

శ్రీమతి M. రాజ్యలక్ష్మి గారు
డి.యం.హెచ్.ఒ - ప్రకాశం జిల్లా

గౌరవ అతిథులు

శ్రీమతి Dr. P. ఝాన్సీ గారు
ప్రెసిడెంట్ - ఐ.ఎం.ఎ - ఒంగోలు

శ్రీ Dr. R. జయశేఖర్ గారు
మాజీ స్టేట్ ప్రెసిడెంట్ - ఐ.ఎం.ఎ - ఒంగోలు

శ్రీ Dr. M. వీరయ్య చౌదరి గారు
మాజీ ప్రెసిడెంట్ - ఐ.ఎం.ఎ - ఒంగోలు

శ్రీమతి Dr. M. రాజమ్మ గారు
ప్రముఖ స్త్రీల వ్యాధుల నిపుణులు

శ్రీ Dr. L. రామచంద్రరావు గారు
సీనియర్ జనరల్ ఫిజీషియన్

శ్రీమతి Prof. V. వనజాక్షమ్మ గారు MD.DM
డిపార్ట్‌మెంట్ ఆఫ్ కార్డియాలజి, SVIMS, తిరుపతి

శ్రీ Dr. V. కేశవ గారు MD.DM
ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు

శ్రీ Dr. V. సెంథిల్ కుమార్ గారు MD.DM
ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు

శ్రీ Dr. K. హనుమంతరావు గారు MD.DM
ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు

ఆహ్వానించువారు

U డా॥ ఉమాపతి చౌదరి గోనుగుంట్ల
P డా॥ ప్రకాష్ చవల
A డా॥ అనిల్‌కుమార్ కాప
S డా॥ శ్రీనివాస రావు అనపర్తి

ఉపాస్
సూపర్ స్పెషాలిటి హాస్పిటల్
రైల్వే స్టేషన్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెం. 7207950541, 7207950542, 7207950543
www.upashospitals.com





Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com